



TS-20-0147370

# మన మాట

TELANAGANA సంపుటి 7 సంచిక 210

ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆదివారం | 25 జనవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




## గుడిసెలో పుట్టినా..

## ప్రజల్ని గుండెల్లో పెట్టుకున్న నాయకుడు

# మహమ్మద్ ఫిరోజ్

ఒకప్పుడు నెహ్రూ నగర్ స్లమ్ బస్తీలో నీళ్ల కోసం బిందె పట్టుకుని కిలోమీటర్ల దూరం నడిచిన ఒక అబ్బాయి...ఈరోజు అదే బస్తీల్లోని ప్రజల సమస్యలపై అధికారుల కోసం ప్రభుత్వ ఆఫీసుల తలుపులు తడుతున్న సిపాయి...ఆయనే బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ ఫిరోజ్. చిన్నప్పుడు సైకిల్ లేని బాధ చూసిన వాడు. ఈరోజు కూడా ఎవరి కష్టాన్ని చూసినా చేతనైనంత సాయం చేయడం అతని సహజ స్వభావం. ప్రజలతోనే జీవించిన వాడు. ప్రజల కోసమే నడిచిన వాడు ఫిరోజ్.

### గుడిసెల్లో తిరిగిన గతం.. ఇప్పుడు బస్తీల్లో సేవా సంకల్పం





వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్గా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్న ఫిరోజ్ జీవితం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు.. అది పేదరికంలో పుట్టిన తపన. సేవలో పెరిగిన మనసు. బాధల్లో రూపుదిద్దుకున్న సంకల్పం.బస్తీ బాధలు చూసిన హృదయంలో పురుడు పోసుకున్న సాహసం.

**ఫిరోజ్ :** పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లుగా.. తన పాఠశాల చదువు పూర్తయిన వెంటనే సమాజ సేవారంగంలో అడుగు పెట్టాడు మహమ్మద్ ఫిరోజ్. అతిచిన్న వయసులోనే అందరి ఆదరాభిమానాలు చూరగొన్నాడు. ఉంటే ఫిరోజ్ మాదిరిగా ఉండాలిరా... అని చెప్పుకునేలా పెరిగాడు. అవసరం ఉన్నవాళ్లు ఫిరోజ్ దగ్గరికి వెళ్తేచాలు.. పనైపోతుందన్న భావన కలిగించేలా పరిస్థితులు సృష్టించుకున్నాడు. దానిని అలాగే కంటిన్యూ చేస్తున్నాడు. మరింత ముందడుగేసి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. పార్టీ పెద్దల ఆశీర్వాదం కోసం విజ్ఞాపనలు చేస్తున్నాడు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున కార్పొరేటర్గా బరిలో ఉండబోతున్నాడు.

#### బస్తీల్లో మొదలైన జీవితం :

2004లో పదో తరగతి పూర్తి చేసుకున్నాడు మహమ్మద్ ఫిరోజ్. ఆయనది అతి సాధారణ కుటుంబం. ఆయన జీవితం అత్యంత నిరుపేద నేపథ్యం. సాధారణ పేద కుటుంబం. కుత్బుల్లా పూర్ మున్సిపాలిటీలోని నెహ్రూనగర్ స్లమ్ ఏరియాలో గుడిసెల మధ్య పెరిగాడు. ఆ గుడిసెల్లోనే ఆయన కుటుంబం ఆవాసం. కనీస అవసరమైన నీళ్లకోసం బోర్లు కూడా లేని రోజులు అవి. అక్కడక్కడా ఉన్న పైపు లైన్లలో ఎక్కడైనా జాయింట్ల దగ్గర పైపులు లీకేజీ అయితే, వాటి దగ్గర మంచినీళ్లు పట్టుకొని రోజులు గడిచేలా చేసుకున్న పరిస్థితులు. పెళ్లి అయినా, చావు అయినా... నీళ్ల కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సిన దుస్థితి. ఈ కష్టాలన్నీ, బస్తీల్లో బాధలన్నీ పుస్తకాల్లో చదివినవి కాదు. కళ్ల ముందు మహమ్మద్ ఫిరోజ్ స్వయంగా చూస్తూ.. అనుభవించిన వాస్తవాలు. అందుకే ప్రజల బాధలు ఆయనకు మాటల్లో కాదు.. గుండె ఘోషలో తెలుస్తాయి.




# తల్లే తండ్రి - తల్లే దైవం

## అన్న అడుగుజాడల్లోనే ప్రయాణం :

2006లో ఎమ్మెల్యే వివేక్తో పరిచయం మహమ్మద్ ఫిరోజ్ జీవితాన్ని మరో దిశకు తీసుకెళ్లింది. చిన్న వయసులోనే బస్తీ సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, నీళ్ల ట్యాంకర్లు తెప్పించడం, రోడ్ల సమస్యలు పరిష్కరించేందుకు ఒకటికి రెండు సార్లు తిరగడం.. ఇలా ప్రజాసేవలో అడుగుపెట్టాడు ఫిరోజ్. 'అన్న అడుగుజాడల్లోనే నా ప్రయాణం' అని ఎమ్మెల్యే వివేక్అన్న గురించి ఫిరోజ్ చెప్పే మాటల్లో ఆత్మీయ అనుబంధం కనిపిస్తుంది. ఫలితంగా చిన్న వయసులోనే ప్రజా సమస్యలతో ఫిరోజ్ జీవితం ముడిపడిపోయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజా సేవ ఆగలేదు. పదవి ఉన్నా, లేకపోయినా.. ప్రజల మధ్యే ఫిరోజ్ ఉంటాడన్నది ఆయన స్లోగన్.



## తొలి ఎన్నికల్లో ప్రచార అనుభవం


ఎమ్మెల్యే వివేక్ అన్నతో అనుబంధం పెరిగిపోవడంలో, అన్న ఎక్కడుంటే.. నేను అక్కడే అన్నట్లుగా ఫిరోజ్ మారిపోయాడు. అలా.. 2009లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తొలిసారి ఎన్నికల వాతావరణం ఎలా ఉంటుందో చూశాడు. టీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే వివేక్కి టికెట్ కేటాయించారు. అప్పటి రాజకీయ సమీకరణాల నేపథ్యంలో మహా కూటమి తరపున వివేక్ బరిలో నిలిచారు. దీంతో, ఫిరోజ్.. తోటి బీఆర్ఎస్ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో తలమునకలయ్యాడు. ఆ ఏజ్ లోనే ఎన్నికల ప్రచారంలో పాల్గొనేంతగా



ఒక రాజకీయ పార్టీలో క్రియాశీలకంగా ఉండటం ఫిరోజ్ను అబ్బురపరిచింది. అయితే.. డామిట్! అప్పుడు చిన్న మార్జిన్తో తమ అభిమాన నాయకుడికి ఓటమి ఎదురైంది. రాజకీయాల్లో అడుగు పెట్టిన తొలినాళ్లలో, తొలి ఎన్నికల్లో, తొలిసారి ఓటమి ఎలా ఉంటుందో చూశాడు. కానీ, తమ పార్టీ అభ్యర్థి ఓటమి ఆయనలో నైరాశ్యం కలిగించలేదు. తన సంకల్పాన్ని వెనక్కి నెట్టలేదు. ప్రజలకు మరింత దగ్గరయ్యే ఛాన్స్ ఇచ్చింది. అలా వివేకన్న నీడలో సేవాపర్వం కొనసాగుతూనే ఉంది. అప్పటికీ, ఇప్పటికీ అదే బస్తీల్లో తిరుగుతాడు. అదే ప్రజలతో మాట్లాడతాడు. అదే ప్రాంతంలో బాధలు వింటాడు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటాడు.

ఫిరోజ్ జీవితంలో అత్యంత భావోద్వేగపూరితమైన పరిణామం ఇది. ఫిరోజ్ ఈరోజు ఉన్నతంగా ఎదగడంలో, ఒక నాయకుడిగా తయారవడంలో ఆయన తల్లి పాత్ర అమోఘం. తండ్రి ఫిరోజ్ చిన్నతనం లోనే చనిపోయాడు. తల్లి రాహ్ స్ప్రింగ్ మేటర్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ.. ఆ రోజుల్లో 700 రూపాయల జీతంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చింది. బిడ్డను తన స్తోమతకు తగ్గట్టు చదివించింది. ఆకలి, కష్టం, అవమానం.. ఇవన్నీ చూసినప్పటికీ, అనుభవించినప్పటికీ.. పిల్లల చదువు మధ్యలో ఆపలేదు. ఇలా ఆ తల్లి చేసిన త్యాగం





మహమ్మద్ ఫిరోజ్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. ఆ తరువాత ఫిరోజ్ రాహత్ స్ప్రింగ్ మేకర్స్ అనే ఫ్యాక్టరీని ప్రారంభించి తన కుటుంబానికి ఆధారం అయ్యాడు. దాదాపు పది సంవత్సరాల నుంచి ఆ కంపెనీని నడిపిస్తున్నాడు. ఓవైపు వ్యాపారం చెస్తూనే.. మరోవైపు ప్రజా సేవను కొనసాగీస్తున్నారు.

## టికెట్ రాకపోయినా సేవ ఆగలేదు

2016లో ఎఏఇఆ పరిధిలో డివిజన్లు పెరిగాయి. దీంతో, బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు టికెట్ కోసం గట్టిగానే ప్రయత్నం చేశాడు ఫిరోజ్. బీ-ఫారం చేతికొచ్చే దాకా వెళ్లింది. కానీ, చివరి నిమిషంలో ఆ అవకాశం దక్కలేదు. మళ్లీ ప్రయత్నం చేశాడు. మళ్లీ వెనక్కి అడుగు పడింది. డ్రాప్ అయ్యాడు. కానీ, డ్రాప్ అవ్వడం అంటే ఆగిపోవడం కాదంటాడు ఫిరోజ్. ఇప్పుడు కుత్బుల్లాపూర్లో 25 డివిజన్లకు పెరిగాయి. తాను నివసించే సర్కిల్లోనే 15 డివిజన్లు వచ్చేశాయి.ఈ సారి మైనారిటీ కోటాలో అవకాశం వస్తుందన్న ఆశ ఉంది. పోటీ చేయాలని అన్న ఆదేశం ఇస్తే.. పార్టీ టికెట్ కేటాయిస్తే.. తన డివిజన్ లోని ప్రజలు కనికరిస్తే.. కానీ ఇప్పుడు చూస్తున్న సేవ మరిన్ని రెట్లు పెరుగుతుందని అంటారు మహమ్మద్ ఫిరోజ్.





# కరోనా కాలంలో తల్లి మరణం - జీవితంలో అతి పెద్ద కుదుపు



కరోనా కాలంలో కన్న తల్లి మరణం ఫిరోజ్ జీవితాన్ని కుదిపేసింది. రంజాన్ పండుగ సమయంలోనే తల్లి జ్వరంతో బాధ పడింది. స్థానికంగా పరిచయమున్న డాక్టర్ను పిలిపించారు. ప్రాథమిక చికిత్స తర్వాత ఆ వైద్యుడి సలహాతో తల్లిని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. కోవిడ్ పాజిటివ్ అని తెలియగానే గాంధీ ఆస్పత్రికి మార్చారు. అక్కడ చేర్పించిన రెండు రోజుల్లోనే తల్లి చనిపోయింది. 'అమ్మ చనిపోయిందన్న నిజాన్ని నేను జీర్ణించుకోలేకపోయా. రెండేళ్ల పాటు మామూలు మనిషిని కాలేకపోయాను.. ఆ రెండేళ్లు ఎలా గడిచిందో.. నాకే తెలియదు' అని ఫిరోజ్ గుర్తుచేసుకుంటున్నప్పుడు ఆయన కళ్ళల్లో నీళ్లు తిరుగుతుంటాయి. అయితే, ఆ దుఃఖం నుంచి బయటపడ్డాక, మరింత ఎక్కువగా ప్రజల సేవలో మునిగిపోయానని, అలా.. అమ్మ దూరమైన బాధను మర్చిపోయానని చెబుతారు.

## చదువు చెప్పించి.. పెళ్లి కూడా చేశాడు

ఫిరోజ్ విషయంలో సేవ అంటే.. సాదా సీదా సేవ కాదు.. ఎదుటి వాళ్ళ అవసరాలను, పరిస్థితులను కూడా అంచనా వేసి వాళ్లకు అండగా నిలబడే తత్వం అతనిది. ఆయన ద్వారా ఎదిగినవాళ్లు, ప్రయోజనం పొందిన వాళ్లు ఫిరోజ్ ఎక్కడ కనిపించినా ఇప్పటికీ గౌరవాన్ని ప్రదర్శిస్తారు. ఒక పేదింటి అమ్మాయికి చదవాలన్న ఆశ ఉన్నా.. పేదరికం అడ్డుపడింది. అది తెలుసుకున్న ఫిరోజ్.. ఎమ్మెల్యే ద్వారా ఆ అమ్మాయిని డిగ్రీ వరకు ఫ్రీగా చదివించాడు. ఆ తర్వాత కూడా వాళ్ల కుటుంబానికి పెళ్లి చేసే స్తోమత కూడా లేదని తెలుసుకున్న ఫిరోజ్.. ఆ బాధ్యతను కూడా ఒక అన్నగా నెరవేర్చాడు. పెళ్లి ఖర్చులు మాత్రమే కాదు.. ఫర్నిచర్, భోజన ఏర్పాట్లు.. అన్నీ తన వంతుగా చూసుకున్నాడు. ఈరోజు ఆ కుటుంబం ఫిరోజ్ పేరు విన్నా, దారిలో ఎక్కడైనా కనిపించినా దేవుడిగా చూస్తారు. ఈరోజు ఆ అమ్మాయి కుటుంబమంతా 'మీరు మా జీవితాన్ని నిలబెట్టారు' అంటూ దేవుడు ఆయనను చల్లగా చూడాలని ప్రార్థిస్తారు.

## చేయి కోల్పోయిన బీహార్ కార్మికుడి కథ

ఒక ఫ్యాక్టరీ ప్రమాదంలో కుడి చేయి పూర్తిగా కోల్పోయిన ఒక బీహార్ కార్మికుడి గురించి కనీసం పట్టించుకునేవారు, ప్రశ్నించే వారు కూడా లేరని తెలుసుకున్న ఫిరోజ్.. ఆ కుటుంబాన్ని ఆదుకున్నాడు. గుట్టు చప్పుడు కాకుండా ఆ కార్మికుడి కుటుంబాన్నీ కంపెనీ యజమాని బీహార్ పంపిస్తున్నట్లు సమాచారం రాగానే అండగా నిలబడ్డాడు. ఎమ్మెల్యే సహకారంతో ఆ కార్మికుడు పని చేస్తున్న కంపెనీ యజమానితో మాట్లాడి, ఒప్పించి 7 లక్షల రూపాయల పరిహారం ఇప్పించాడు. ఆ డబ్బులు వృధా కాకుండా.. వాళ్ళ ఇద్దరు కూతుళ్ళ పేరుపై ఫిక్స్డ్ డిపాజిట్ చేయించాడు. అంతటితోనే ఆగిపోకుండా ఆ కార్మికుడికి అయిన వైద్య ఖర్చులు అన్నీ కంపెనీతో కట్టించాడు. ఆ కుటుంబం గడవడానికి మరో 2.5 లక్షల రూపాయలు ఇప్పించాడు. ఆ కుటుంబానికి అది కొత్త జీవితం అయింది. 'ఆ రోజు ఆ కుటుంబం కళ్లలో చూసిన ఆనందంనాకు సేవలో ఉన్న విలువను బోధించింది ' అంటారు.



## 1500 మందికి పైగా సీఎం రిలీఫ్ ఫండ్

పేదలకు ఆరోగ్యమే పెద్ద సమస్య. అది గ్రహించిన ఫిరోజ్ పేదల ఆరోగ్య సమస్యలను తన ప్రధాన బాధ్యతగా భుజానికి ఎత్తుకున్నారు. ఫిరోజ్ ద్వారా ఇప్పటివరకు 1500 మందికి పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందాయి. వాటిలో 30 వేల రూపాయల నుంచి 5 లక్షల రూపాయల వరకూ ఉన్నాయి. వీటికి తోడు ఎంతోమందికి వైద్య చికిత్సల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఔై లు కూడా ఇప్పించాడు. అంతేకాదు.. బయట ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న పేదలకు కూడా వైద్య ఖర్చులు ఇప్పించారు.

## నీళ్ల బిందెల బాధ నుంచి.. బోర్ల వరకూ

ఒకప్పుడు నీళ్ల కోసం బిందెలు పట్టుకొని కిలోమీటర్ల కొద్ది నడిచిన రోజులు, నీళ్ల కోసం కొట్టుకున్న రోజులు ప్రత్యక్షంగా చూసిన జ్ఞాపకాల నుంచి..ఇప్పుడు తన పర్యవేక్షణలోనే బస్తీలలో ఎమ్మెల్యే చొరవతో నాలుగు బోర్లు వేయించడం.. ఆ తర్వాత మిషన్ భగీరథ పథకం కింద అన్ని బస్తీలకు నీళ్ల పైపులైన్లు వేయించి నల్లాలు బిగించడం దాకా... అన్ని గుర్తుకొస్తున్నాయి అంటారు మహమ్మద్ ఫిరోజ్. 2014లో ఎమ్మెల్యేగా వివేక్ అన్న గెలిచిన వెంటనే ఇక్కడి బస్తీలలో ఉన్న నీటి సమస్య తీవ్రతను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో.. నెహ్రూ నగర్, మార్కండేయ నగర్, సంజయ్ గాంధీ నగర్, బస్వతారక నగర్.. ఇలా నాలుగు బస్తీలకు నాలుగు బోర్లు వేయించారు. ఆరు నెలల్లోనే వీటిని పూర్తి చేయించారు. ఈరోజుకి కూడా ఆ బోర్లు పనిచేస్తున్నాను చూస్తే తన వల్ల జరిగిన సేవకు గర్వంగా ఉంటుందంటారు ఫిరోజ్. నీళ్ల కోసం కొట్టుకున్న రోజులు చూసినవాడిని.. ఇప్పుడు నీటి సమస్య లేని బస్తీలు చూడటం సంతృప్తిగా ఉందంటారు. ఇలా.. ఆయా బస్తీల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం బోర్లు వేయించడం, మిషన్ భగీరథ పైప్ లైన్లు, డ్రైనేజీలు, రోడ్లు.. ఇవన్నీ ఫిరోజ్ పర్యవేక్షణలోనే జరిగాయి.

















40 ఏళ్లుగా కాంపౌండ్ వాల్ లేకుండా ఉన్న మజీద్, ఈద్గా, కబరస్తాన్ స్థలాలు.. కబ్జాల పాలయ్యే ప్రమాదం పొంచి ఉండటం, ఇష్టం వచ్చినట్లు పశువులు తిరుగుతూ ప్రార్థనలకు వచ్చే వాళ్లకి ఇబ్బందికరంగా మారడం








# 'మజీద్ - ఈద్గా - ఖబ్రస్తాన్ ఒకే కాంపౌండ్ వాల్

గమనించిన ఫిరోజ్ ఈ అంశాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేను ఒప్పించి మరీ.. మజీద్, ఈద్గా, గ్రేవ్ యార్డ్ కు కలిపి ఒకే పెద్ద కాంపౌండ్ వాల్ నిర్మింపజేశారు. దీనికోసం ఏడాదిన్నర పాటు పర్యవేక్షించాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేసుకుంటారు. హైదరాబాద్ మొత్తంలో ఇలా ఒకే కాంపౌండ్ వాల్ లో మజీద్, ఈద్గా, గ్రేవ్ యార్డ్ ఉన్న ప్రాంతాలు రెండే రెండు ఉన్నాయని, అందులో ఒకటి మా ఏరియా



కావడం సంతోషంగా ఉంటుందని అంటారు. మరీ ప్రధానంగా అప్పటి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న మహమూద్ అలీ చేతుల మీదుగా రంజాన్ సమయంలో ప్రారంభించుకోవడం ఎప్పటికీ మరచి పోలేమంటారు.

## హిందూ గ్రేవ్ యార్డ్ - కోటి రూపాయల ప్రాజెక్ట్

మహమ్మద్ ఫిరోజ్ కేవలం ముస్లిం సామాజిక వర్గానికి సంబంధించిన గ్రేవ్ యార్డ్ కోసమే కాదు.. హిందూ స్మశాన వాటిక కోసం కూడా తనవంతు ప్రయత్నాలు చేసి ఎమ్మెల్యే ద్వారా సఫలమయ్యారు. మార్కండేయ నగర్లో కోటి రూపాయలతో మోడల్ హిందూ గ్రేవ్ యార్డ్ నిర్మాణం కూడా ఆయన సేవలో మరో ఘనత. ఈ మోడల్ హిందూ స్మశాన వాటిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ నుంచి మొదలుకొని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కూడా హాజరు కావడం అద్భుతమంటారు. ఇలాంటి కార్యక్రమాలు ఎల్లకాలం నిలిచిపోతాయనీ, తాము చనిపోయినా.. ఇలాంటి పనులు తమ సేవలకు గుర్తుగా మిగిలిపోతాయనీ.. ఫిరోజ్ చెప్పారు.













## ఉద్యమంలో లాఠీ దెబ్బలు

తెలంగాణ ఉద్యమ సమయంలో ఫిరోజ్ ఉద్యమ కారుడిగా కూడా తనవంతు పాత్ర పోషించాడు. కేసీఆర్ అరెస్ట్ సమయంలో జరిగిన ఆందోళనల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నానని గుర్తు చేసుకుంటారు. ఆ లాఠీ దెబ్బల కారణంగా నాలుగు రోజులు లేవలేని స్థితికి చేరానని.. పార్టీ కోసం కష్టపడ్డ వాడిననీ, ఉద్యమం నుంచి వచ్చిన వాడిని అని గర్వంగా చెబుతారు.

## కార్పొరేటర్ అయితే రెట్టింపు శక్తి

పోటీ చేసినా, చేయకపోయినా, గెలిచినా.. గెలవకపోయినా... ఎప్పటిలాగే ప్రజా సేవ చేస్తానంటారు ఫిరోజ్. కానీ అవకాశం ఇస్తే మాత్రం ప్రభుత్వంతో కలిసి ప్రజలకు ఇప్పుడు చేస్తున్న దానికంటే కొన్ని రెట్లు ఎక్కువ చేయగలను. అని భరోసా ఇస్తున్నారు ఫిరోజ్. కార్పొరేటర్గా అవకాశం కల్పించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.. కానీ, ఆయన మాటల్లో అధికారం కావాలన్న కోరిక లేదు. చిన్నప్పుడు కనీసం సైకిల్ కూడా లేని బాధ చూసిన వాడు. ఎవరైనా ఫ్రెండ్స్ ని అడిగినా ఇవ్వని అనుభవాలు ఉన్నవాడు. అందుకే ఇప్పుడు ఎవరి కష్టాన్ని చూసినా చేతనైనంత సాయం చేయడం ఆయన సహజ స్వభావంగా మారింది. తన దగ్గర 100రూపాయలు ఉంటే.. అవసరం ఉన్న వాళ్లకు 10రూపాయలు సేవ చేయాలన్నది ఫిరోజ్ తత్వం. ఇన్నాళ్లు ఎలా సేవ చేశానో.. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎక్కువే చేస్తాననీ, ప్రజల ఆశీర్వాదమే తనకు బలం అని విశ్వసిస్తారు.ఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల వేళ... మహమ్మద్ ఫిరోజ్ ఆశ ఒక్కటే... ' పొజిషన్ ముఖ్యం కాదు.. ప్రజల ప్రగతి ప్రధానం






అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405